క్లుప్తంగా

24న వేల్పూరులో ప్రతిష్టా వేడుకలు

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో ఈనెల 24న గ్రామంలో వేంచేసి యున్న నీలకంఠేశ్వరస్వామి దేవాలయం పునః ప్రతిష్టా, రామలింగేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టా వేడుకలు ఘనంగా నిర్వహించుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. గ్రామస్తులు, దాతలు సౌజన్యంతో ప్రతిష్టా వేడుకలు ఘనంగా జరుపుతున్నామని, ఇందులో భాగంగా నేటి నుంచి రెండు రోజుల పాటు వేదపండితులు వేదమంత్రాల నడుమ ప్రతిష్టా వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. ప్రతిష్టా చివరిరోజు భారీ అన్నదానం కార్యక్రమం కూడ జరుగుతుందన్నారు. భక్తులందరు ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినుకొండ రోడ్డులోని వీవీఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న సమావేశానికి పార్లమెంటు, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు.

ఎన్ఎస్‌పీ మేజర్‌కు గండి



ఈపూరు: మండలంలోని కొచ్చర్ల ఉప్పరపాలెం సమీపంలో సత్యనారాయణపురం కాలువకు గండిపడినట్లు గ్రామస్తులు గుర్తించారు. తాగునీటి అవసరాల నిమిత్తం అధికారులు సాగర్ కుడికాలువకు నీరు వదిలారు. అయితే మండల పరిధిలోని సత్యనారాయణపురం కాలువకు భారీ గండి పడటంతో నీరంతా వృథాగా పోతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గండి కావాలని ఎవరైనా పెట్టారా, లేక దానంతట అదే పడిందా అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. తాగునీటి అవసరాలకు వదిలిన నీరు గండి ద్వారా వృథాగా పోతున్నాయని, అధికారులు స్పందించి వెంటనే గండిని పూడ్చాలని ఉప్పరపాలెం గ్రామప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎన్ఎస్‌పీ అధికారులకు గ్రామస్తులు అనేక మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అంటున్నారు.

ప్రగతిపథానికి కేరాఫ్ పోట్లూరు

- రూపురేఖలు మారిన పాఠశాల
- చేరువైన సచివాలయాలు
- మట్టిరోడ్లు పోయి సిమెంట్ రహదారులు
- రూ. 4 కోట్ల 69 లక్షల రూపాయల సంక్షేమ పథకాలు
- రూ. 3 కోట్ల 80 లక్షల మేర అభివృద్ధి పనులు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల్లాంటి పథకాలతో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించాయి. నాడు సంక్షేమం అన్నది ఎరుగని పల్లెసీమల్లో ఇవాళ అభివృద్ధి చెందిన పాఠశాల, నడిచే రహదారుల రూపురేఖలు మారిపోయాయి. ఇక సచివాలయాల ఏర్పాటుతో పాలన వారి చెంతకు చేరిపోయింది. జగనన్న హయాంలో అభివృద్ధి చెందిన గ్రామాల్లో పోట్లూరు గ్రామం ఒకటి. ఆ గ్రామానికి వైఎస్సార్ సీపీ పాలనలో ఒనగూడిన అభివృద్ధి / ప్రయోజనాన్ని ఓ మారు పరిశీలన చేస్తే...

చేసిన అభివృద్ధి ఇలా..

- నూతన గ్రామ సచివాలయం: రూ.40 లక్షలు
- రైతుభరోసా కేంద్రం: రూ.23 లక్షలు
- సిమెంటు రోడ్డు: రూ.70 లక్షలు
- వైఎస్సార్ క్లీనిక్ భవనం: రూ.17 లక్షలు
- మురుగు నీటి కాలువలు: రూ.22 లక్షలు
- ఆర్‌సీసీ కల్వర్టు: రూ.25 లక్షలు
- గ్రావెల్ రహదారులు: రూ.15 లక్షలు
- నాడు-నేడులో భాగంగా పాఠశాలల్లో అభివృద్ధి పనులు : ఒక కోటి 15 లక్షలు
- ఆర్వో ప్లాంట్లు 2: రూ.10 లక్షలు
- కల్యాణ మండపం: రూ.40 లక్షలు
- ఆంజనేయ స్వామి దేవాలయం విద్యుత్ స్తంభాలు: రూ.4 లక్షలు
- గాయత్రి దేవాలయం విద్యుత్ మరమ్మతుల నిమిత్తం: రూ.5 లక్షలు
- పోట్లూరు నుంచి ఇర్లపాడు వెళ్లే రహదారి మార్గంలో కల్వర్టు: రూ.5 లక్షలు
- మొత్తం: రూ.4 కోట్ల 69 లక్షల 459 రూపాయల 45 పైసలు మంజూరు చేసింది.



అభివృద్ధి చెందిన పాఠశాల



గ్రామంలో ప్రధాన కూడలి మార్గంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు

శావల్యాపురం: సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలనలో గ్రామాల్లో అభివృద్ధి బాటన పయనించాయి. ముఖ్యంగా శావల్యాపురం మండలం పోట్లూరు గ్రామపంచాయతీ వైస్సార్ సీపీ సుపరిపాలనలో అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల మాదిరిగా పరుగులు తీసింది. 2019 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇచ్చిన హమీ మేరకు గ్రామ పంచాయతీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి అందరి మన్ననలు పొందింది.

ఇది కదా.. అభివృద్ధి



పోట్లూరులో ఏర్పాటైన సచివాలయం

సంక్షేమ పథకాలు ఇలా..

జగనన్న అమ్మఒడి-399 :	రూ.1.80.49089
జగనన్న విద్యాదీవెన-353:	రూ. 1.29.38.279
జగనన్న వసతిదీవెన-258:	రూ.42,89, 806
వైఎస్సార్ రైతుభరోసా-886:	రూ.4.30.98 800
డాక్టరు ఉచిత వైస్సార్ పంటల బీమా:	12-రూ.2.12.843
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు:	270-రూ.9.84.465
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ-1:	రూ.10.650
వైఎస్సార్ పెన్షన్ కానుక-819:	రూ.8.02.97.750
వైఎస్సార్ చేయూత-165:	రూ.66.56.250
వైఎస్సార్ ఆసరా-764:	రూ.2.46.30.939
వైఎస్సార్ సున్నా వడ్డీ 1105:	రూ.24.72.959
వైఎస్సార్ కాపు నేస్తం-01:	30, 000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం:	135: 37,80,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ 249 :	రూ.93.22.583
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా:	172-13.41.850
హౌసింగ్-05:	18.080
వైఎస్సార్ బీమా-12:	17.45.000
వైఎస్సార్ వాహనమిత్ర-17:	4.20.000
జగనన్న చేదోడు-15:	2.50.000
వైట్ కార్డుదారులకు కరోనా సహాయం-1064:	రూ.10.64.000

ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ విధానం ద్వారా)

పరోక్ష ప్రయోజనాలు

ఇంటి స్థలాలు నిమిత్తం-47:	రూ.1.15.62.000
జగనన్న విద్యాకానుక-113:	రూ.62.524
జగనన్న తోడు-51:	6.74.322
జగనన్న గోరుముద్ద-129:	రూ.24.01.851
వైఎస్సార్ సంపూర్ణ పోషణ-356:	రూ.35.26.892
వైఎస్సార్ కంటి వెలుగు-279:	52.25.670
ఇంటింటి రేషన్ కార్డులు:	1262

టీడీపీ పాలన అధ్వానం



గత టీడీపీ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి నామమాత్రంగా ఉంది. జరగనటువంటి అభివృద్ధి పనులు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో జరిగాయి. గ్రామంలో ప్రధాన కూడలి మార్గం నుంచి ఎస్సీ కాలనీ వరకు వెళ్లే రహదారి మార్గం అధ్వాన్నంగా ఉండేది. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పాలనలో రూ. 70 నిధులు వెచ్చించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టి సిమెంటు రోడ్డు వేశారు. గ్రామంలో గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులు చేసి చూపించిన ఘనత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకే దక్కుతుంది.

–అబ్బూరి లక్ష్మీనారాయణ, పోట్లూరు

ముమ్మరంగా అభివృద్ధి పనులు



వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో గ్రామంలో పేదలకు సంక్షేమ పథకాలతో మరోవైపు అభివృద్ధి పనులు ముమ్మరంగా జరిగాయి. ఇందుకు నిదర్శనం గ్రామ పంచాయతీనే. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో పోట్లూరులో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించారు. జగన్న పాలనలోనే మా గ్రామం అభివృద్ధిలో పరుగులు దీసింది. పోట్లూరు గ్రామం ఇవాళ ప్రగతిపథంలో పయనించడం అభినందనీయం.

–నంబూరి ప్రభావతి , పోట్లూరు



గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రం

చెరువులకు జలకళ

నాదెండ్ల: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు సాగర్ జలాలతో చెరువులు నింపటంలో సఫలీకృతులయ్యారు. తుర్లపాడు మేజర్ కాలువ పరిధిలోని ఎండుగుంపాలెం, అప్పాపురం, గ్రామ రక్షిత తాగునీటి చెరువులు నూరుశాతం నిండాయి. నాదెండ్ల 30 శాతం, గణపవరం 45 శాతం, కనపర్రు 40 శాతం నిండాయి. చిరుమామిళ్ల మేజర్



పరిధిలో సంకురాత్రిపాడు, జంగాలపల్లె చెరువులు నిండు కుండలా మారాయి. నిన్నామొన్నటి వరకూ సంకురాత్రిపాడు గ్రామంలో నీటి ఎద్దడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిరుమామిళ్ల చెరువు 60 శాతం నిండింది. పెదనందిపాడు బ్రాంచి కెనాల్ పరిధిలో చందవరం, గొరిజవోలు చెరువులు పూర్తి స్థాయిలో నిండాయి. ఈ నెల 24వ తేదీ వరకూ సాగర్‌జలాలు వచ్చే అవకాశం ఉంది. గత పదిరోజులుగా ఎన్ఎస్‌పీ డీఈ శ్రీనివాసరావు, ఏఈ మురళీ కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఏడుకొండలు, ఏఈ శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నరసరావుపేట టౌన్: ఏరియా వైద్యశాల్లో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. రెండు రోజుల క్రితం కేర్ పబ్లిక్ స్కూల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడిఉండటాన్ని గమనించి స్థానికులు 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిని ఏరియా వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుంది. మృతుడి ఆనవాళ్లు తెలిసిన వారు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సంప్రదించాలని సీఐ కోరారు.

క్లుప్తంగా

అన్ని వర్గాలకు మేలు..



సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకూ మేలు జరిగిందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ఆయనను మళ్లీ సీఎంగా చేసుకోవాలని పట్టణంలోని పదవ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ పెద్దింటి వెంకటేశ్వర్లు (చిట్టి) అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో ఆదివారం ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి రాంబాబును, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ నెల 25న మంత్రి అంబటి రాంబాబు నామినేషన్ దాఖలు చేస్తున్నారని, వార్డులోని ప్రతి ఒక్కరు తరలి వచ్చి ఆయనను ఆశీర్వదించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పూర్వ వలంటీర్లు.. ప్రచార వాహికలు



సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబుకు మద్దతుగా పట్టణంలోని 26వ వార్డులో పూర్వ వలంటీర్లు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ మంచి చేసే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలకు గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన మళ్లీ అదే స్థానంలో కొనసాగాలంటే ప్రజలందరి ఆశీర్వచనాలు కావాలని విజ్ఞప్తి చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 26వ వార్డు పూర్వ వలంటీర్లు ఉన్నారు.

ప్రతీ అంశాన్ని సూక్ష్మ పరిశీలన చేయాలి

సత్తెనపల్లి నియోజకవర్గ ఆర్వో మురళీకృష్ణ



సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని సూక్ష్మ పరిశీలన చేయాలని సత్తెనపల్లి నియోజకవర్గ ఆర్వో వి.మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్, ఓటర్లకు స్లిప్పుల పంపిణీ తదితర అంశాలను సూక్ష్మంగా పరిశీలన చేయాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి అవగాహన కల్పించారు. అలాగే ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించుకోవాలని, దీనికి సంబంధించి ఫారం–12 అందించాలన్నారు. శిక్షణలో మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, తహసీల్దార్లు సీహెచ్ ఉష (సత్తెనపల్లి), సి.శింగారావు(ముప్పాళ్ళ), పి.లక్ష్మీనరసింహం (రాజుపాలెం), ఎల్.లక్ష్మీనారాయణ(నకరికల్లు), అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్ రవిచంద్ర, 108 మంది మైక్రో అబ్జర్వర్లకు గాను 98 మంది హాజరయ్యారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

క్రోసూరు: పెదకూరపాడులో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకర రావు నామినేషన్ కార్యక్రమానికి సోమవారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వెలది అప్పారావు ఆదివారం తెలిపారు. నామినేషన్ ర్యాలీ 75 ట్యాక్టర్లు మీదుగా పెదకూరపాడు తహసీల్దార్ కార్యాలయం వరకు జరుగుతుందని పేర్కొన్నారు.

రెంటచింతలలో చోరీ

రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలలోని వ్యవసాయ కార్యాలయం సమీపంలో శనివారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన గుండా రమేష్ తన కుటుంబంతో కలిసి ఈ నెల 18న తిరుపతి పుణ్యక్షేత్రానికి కు వెళ్లి ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఇంటికి వచ్చేసరికి తలుపులు, బీరువా పగల గొట్టినట్లు గమనించారు. బీరువాలోని రూ. 85 వేల నగదు, సుమారు 550 గ్రాముల విలువైన వెండి వస్తువులు చోరికి గురైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ఇంటికి వెళ్లి పరిశీలించారు.

చంద్రబాబువి ఊసరవెల్లి రాజకీయాలు



ర్యాలీగా వస్తున్న పార్టీ కార్యకర్తలు



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

- జగనన్న పాలనలోనే పేదల సంక్షేమం
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి : ఊసరవెల్లి మాదిరి అవసరాల కొద్ది రంగులు మార్చడం చంద్రబాబునాయుడుకు అలవాటు అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. మండలంలోని సీతారామపురం తండా, సంగినీడుపాలెం, నాయుడుపాలెం, బొల్లాపల్లి గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ గత ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రతిఒక్కరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పూటకొక పార్టీతో జతకట్టి పొత్తులు పెట్టుకొనే చంద్రబాబును ప్రజలు నమ్మరని అన్నారు. గతంలో నరేంద్రమోదీని, పవన్ కల్యాణ్‌ను విమర్శించి ప్రస్తుతం పార్టీలతో పొత్తుతో జత కలిసి వస్తున్న చంద్రబాబు ప్రజల్లో విశ్వాసం కోల్పోయారన్నారు. సంక్షేమం అమలు చేయడంలో వైఎస్సార్ సీపీకి మంచి పేరుందని, అర్హత కలిగిన పేదలందరికి సంక్షేమం లబ్ధి చేకూరిందని, ఇంటి పెద్దకొడుకుగా ప్రతి కుటుంబాన్ని ఆర్థికాభివృద్ధికి వెన్నుదన్నుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని తెలిపారు. రాష్ట్రంలో రూ.2.70 లక్షల కోట్ల మేర సంక్షేమం కోసం వెచ్చించారని గుర్తు చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీలు మోసపూరితంగా ఆ పార్టీకి చెందిన వారికే పథకాలు అందేలా చేశారని విమర్శించారు. వైఎస్సార్ సీపీలో గెలిచి పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఘనత లావు శ్రీకృష్ణదేవ రాయలుదేనని విమర్శించారు. వరికపూడిశెల నిర్మించి తీరుతామన్నారు. ప్రజలు ఆలోచించుకోవాలని, శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. బెదిరింపులకు గురి చేసి అల్లర్లు సృష్టించే ఉద్దేశం మానుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనమర్లపూడిలో ఎన్నికల ప్రచారం



కనమర్లపూడి ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



గణపవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

శావల్యాపురం: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని కనమర్లపూడి, గుర్రంవారిపాలెం, కొత్తలూరు, తుమ్మలకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఇరువురిని భారీ మెజారిటీలో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బొల్లా స్వప్న, మణికుమారి, మండల కన్వీనర్ భీమని అంకారావు, ఎంపీటీసీ దావులూరి సంపూర్ణ, మాజీ సర్పంచి తన్నీరు అంకారావు, గుర్రం గోవిందరాజులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా మోషే పాల్గొన్నారు.

గణపవరంలో ఎన్నికల ప్రచారం

నాదెండ్ల: మండలంలోని గణపవరంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని బొప్పుడి వారి బజారు నుంచి రాజుల బజారు, పోలేరమ్మ గుడి వరకూ డోర్ క్యాంప్ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి కెల్లంపల్లి సుందరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు తులం సుధాకర్, పిల్లి సాగర్‌బాబు, షేక్ ఆదంవలి, నాయకులు కాటా వెంకటేశ్వర్లు, అధికారి వెంకటేష్, పోతురాజు, ఇంకొల్లు శ్రీను, గణపవరం పిచ్చియ్య, తులం వెంకయ్య, మలిసుబ్బారావు, ఎ.ఆంజనేయులు పాల్గొన్నారు.



ఏడవ వార్డులో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వార్డు వార్డుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఒకటో వార్డు, ఏడో వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే కరపత్రాన్ని ఓటర్లకు అందజేశారు. పార్టీ తరపున పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీలో ఉన్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో కనీస వేతన చట్టం అమలు జిల్లా సభ్యుడు రామిశెట్టి కొండ, మక్కెళ్ల మల్లికార్జునరావు, బండి వాసంతి, గేరా ధర్మారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక కూటమికి బుద్ధి చెప్పండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- 14వ వార్డులో ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలికి నమస్కరిస్తున్న కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: సార్వత్రిక ఎన్నికల్లో అప్రజాస్వామిక కూటమికి రాష్ట్ర ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడం ఖాయమని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని 14వ వార్డులో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత వార్డులోని మహిళలు కావటికి హారతులిచ్చి ఆహ్వానించగా, పార్టీ నాయకులు పూలుచల్లి శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన నవరత్న సంక్షేమ పథకాలు, వార్డులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

స్థానిక ప్రజల నుంచి వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ 2019కి ముందు జగనన్న తన పాదయాత్రలో ప్రజల నుంచి వారి ఆకాంక్షలను తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తామంటూ మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ఆ మేనిఫెస్టోను ఓ పవిత్ర గ్రంథంలా భావించి నాడు ఇచ్చిన అన్ని హామీలను పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 98శాతం నెరవేర్చారని తెలిపారు. దేశచరిత్రలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత ఒక్క వైఎస్సార్ సీపీదే దక్కుతోందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి, ఆయా ప్రజలకు సంక్షేమ ఫలాలు మరింత అమలు కావాలంటే పారదర్శక పాలన అందించిన జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందిన వారంతా సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలిచి ఆశీర్వదించాలన్నారు.

అలాగే మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో ఉన్న తనను, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి షేక్ సైదా, నాయకులు అత్తులూరి షరీఫ్, మౌలాలి, ముక్తార్, హుస్సేన్‌బాబు, పల్నాటి అశోక్, షేక్ నాగురా, సుభాని పాల్గొన్నారు.

7 మద్యం సీసాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ సురేంద్రబాబు

దాచేపల్లి: మండలంలోని పొందుగుల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ప్రైవేటు ట్రావెల్ బస్సులో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎ. సురేంద్రబాబు ఆదివారం తెలిపారు. ఎస్ఐ దాసరి శివనాగరాజు పర్యవేక్షణలో చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న ట్రావెల్ బస్సులో వినుకొండ పట్టణానికి చెందిన షేక్ కాలేషావలి వద్ద అక్రమంగా తరలిస్తున్న 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ వెల్లడించారు.

నేడు కావటి మనోహర్ నాయుడు నామినేషన్

భారీ ర్యాలీకి ఏర్పాట్లు

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు సోమవారం ఎన్నికల నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. దీనికి గాను ఇప్పటికే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని ప్రతివార్డు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనేలా సన్నాహాలు చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రారంభమౌతుంది. పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ ఎన్ఆర్‌టీ సెంటర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, చౌత్రా సెంటర్, కళామందిర్ సెంటర్, కేబీరోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంటారు. తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఇన్‌చార్జి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి ఇతర ముఖ్య నాయకులు హాజరౌతారు.నామినేషన్ సందర్భంగా నిర్వహిస్తున్న భారీ ర్యాలీకి నియోజకవర్గం నుంచి పార్టీ వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని పార్టీ వర్గాలు కోరాయి.

విజయవంతంగా 6వ తరగతి ప్రవేశ పరీక్ష

రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఆదివారం 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. తమ పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో మొత్తం వంద సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ తెలిపారు. ప్రవేశ పరీక్షకు మొత్తం 265 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 246 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వెల్లడించారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రతిష్ఠోత్సవం



సత్తెనపల్లి: మండల పరిధిలోని బృగుబండ గ్రామంలో శ్రీ సుభద్ర బలరామ సమేత జగన్నాథ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అతిథులను పూర్ణకుంభంతో ఆహ్వానించి, సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు అందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నేతలు వేడుకొన్నారు. ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం మళ్లీ కొనసాగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక నాయకులు అంబటి రాంబాబు, అనిల్‌కుమార్ యాదవ్‌ను ఘనంగా సత్కరించి, సన్మానించారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కరరెడ్డి, నాయకులు ఉన్నారు.

సొంత గూటికి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు



పెదకూరపాడు: ఇటీవల టీడీపీలో చేరిన పెదకూరపాడు గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు మళ్లీ సొంత గూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకర రావు తనయుడు నంబూరు కల్యాణ్ చక్రవర్తి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ నాయకులు మభ్యపెట్టి పార్టీలో చేర్పించుకున్నారని వారు తెలిపారు. సిలార్ బుడే, అక్రమ్, జానీ, ఇస్మాయిల్, సలామ్ భాష పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



అమరావతి: మండల కేంద్రమైన అమరావతిలోని విజయసాగర్ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు నంబూరు బాబురావు, నిమ్మా విజయసాగర్ బాబు బుడగ జంగాలు, కాపు సామాజిక వర్గానికి చెందిన ఇరవై మందిని వైఎస్సార్ సీపీలోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సమష్టిగా జగనన్నకు విజయాన్ని చేకూర్చాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- లింగంగుంట్లలో ఎన్నికల ప్రచారం
- నగల వర్తక సంఘ సభ్యుల మద్దతు



లింగంగుంట్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



డాక్టర్ గోపిరెడ్డిని కలిసి మద్దతు ప్రకటించిన బంగారు, వెండి నగల వర్తక వ్యాపారులు

నరసరావుపేట: అందరూ సమష్టిగా కలసి వచ్చి పార్టీ విజయాన్ని చేకూర్చాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డితో కలసి ఆదివారం మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో పర్యటించారు. గ్రామ నాయకుడు యన్నం రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. గ్రామంలోని శ్రీ వీరాంజనేయస్వామికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఇంటింటికీ తిరిగి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, తనకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రవీంద్రరెడ్డి గృహంలో గ్రామ నాయకులతో చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మద్దతు పలికిన నగల వర్తక సంఘ సభ్యులు

పట్టణంలోని వెండి, బంగారం, డైమండ్స్ నగల వర్తక సంఘ ప్రతినిధులు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలిసి తమ మద్దతు ప్రక టించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో కలిసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున పోటీచేస్తున్న పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాపులపల్లి ఆదిరెడ్డి, సంజీవరెడ్డి, మాగులూరి సుబ్బారెడ్డి, కంజుల శివభాస్కరరెడ్డి, నంద్యాల సీతారామిరెడ్డితో పాటు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

జగనన్న కాదనుకుంటే పేదలకు నష్టమే

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



ఎస్సీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: ప్రతి కుటుంబ అభివృద్ధిని కాంక్షించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కాదనుకుంటే పేద, బడుగు, బలహీన వర్గాలకు కష్టాలే మిగులుతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో శనివారం, ఆదివారం 12వ వార్డులో వార్డు ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు పేదలంటే చులకన అన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పరిపాలనలో చెప్పుకునేందుకు ఏమీలేక ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం పదవి నుంచి దించేయటమే ధ్యేయంగా రాజకీయ చేస్తున్నాడని ఆరోపించారు. పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మేకల చంద్రకిరణ్, ఎస్‌సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గంటెనపాటి గాబ్రియేలు, పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, రిటైర్డు డెప్యూటీ తహసీల్దార్ జి.అచ్యుతరావు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

ఈఆర్వో నారదముని



మైక్రో అబ్జర్వర్లకు శిక్షణనిస్తున్న ఆర్వో నారదముని

నాదెండ్ల: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని చిలకలూరిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారదముని కోరారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు గుర్తించిన సమస్యాత్మక కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకున్నా పీఓలతో పాటూ నివేదిక సమర్పించాలని కోరారు. కేటాయించిన కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు అంశాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్లు వరకుమార్, జ్వాలా నరసింహం, అశ్రిపున్నిసా పాల్గొన్నారు.

అన్నవరంలో రెండు పూరిళ్లు దగ్ధం



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



అగ్నిప్రమాదంలో కాలిపోయిన పూరిళ్లు

- రూ.7 లక్షల ఆస్తి నష్టం
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు పూరిళ్లు దగ్ధమైన ఘటన మండలంలో అన్నవరంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రూ.7 లక్షల రూపాయల మేర ఆస్తి బుగ్గిపాలైంది. వివరాలు.. గ్రామంలోని దళితవాడలో నివాసముంటున్న పోలెపోగు పిచ్చయ్య, అతడి కుమారుడు జాన్‌లకు చెందిన రెండు పూరిళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో గ్యాస్ సిలిండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఘటన సమయంలో ఇళ్లల్లో ఎవరూ లేరు. స్థానికుల సమాచారం మేరకు నరసరావుపేట అగ్ని మాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.7 లక్షలఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. రెండు ఇళ్లలో రూ.1.50 లక్షల నగదు, 5 సవర్ల బంగారంతో పాటు వస్తువులు కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కురుగుంట శ్రీనివాసరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, వాసుదేవరెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

సత్తెనపల్లి గడ్డ ఎత్తిన సత్తెన్న

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- ఘనంగా సత్తెన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవం
- వడియరాజుల సంఘం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



సత్తెన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పల్నాడు ముఖ ద్వారమైన సత్తెనపల్లి గడ్డ ఎత్తింది వడియరాజు వంశీకుడు సత్తెన్న అని, వడియరాజులకు ఆత్మగౌరవాన్ని కల్పించామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెన్న చరిత్ర గుర్తుంచుకునేలా పట్టణ నడిబొడ్డున ఆయన విగ్రహాన్ని మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం వడియరాజుల సంఘం పట్టణ అధ్యక్షుడు వేముల వరప్రసాదరావు ఆధ్వర్యంలో సత్తెన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, మంత్రి అంబటి రాంబాబు సత్తెన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రాంబాబు సత్తెన్న చరిత్రను, విగ్రహావిష్కరణ ప్రాముఖ్యతను అనిల్‌కుమార్ యాదవ్‌కు వివరించారు. వైఎస్సార్ సీపీకి వడియరాజులు అండగా ఉంటున్నారన్నారు. ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు జగనన్నకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. చరిత్రలో ఎవరూ అవకాశాలు కల్పించని స్థాయిలో జగనన్న బడుగులకు రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వడియ రాజుల సంఘ నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నా రు.


నామినేషన్ మహోత్సవ
ఆహ్వానము
నామినేషన్ కార్యక్రమం
ది.22-04-2024 సోమవారం
శ్రీ పి. అనీల్ కుమార్ యాదవ్
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి
మా నమ్మకం నువ్వే జగన్...
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి
ఏ వేళలో తలుపు తట్టిన నేనున్నానని స్పందించే సహృదయుడు
వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన
శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు
వినుకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా
నేడు నామినేషన్ వేయుచున్న సందర్భంగా... వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,
అభిమానులు ,శ్రేయోభిలాషులు, నియోజకవర్గ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ఆశీర్వదించ ప్రార్థన
భారీ ర్యాలీ
ది. 22-04-2024 సోమవారం
ఉదయం 10:00 గం॥లకు కారంపూడిరోడ్‌లోని
బొల్లా బ్రహ్మనాయుడు గారి కళ్యాణమండపం నుండి
ప్రారంభమై నరసరావుపేటరోడ్‌లోని
తహశీల్దార్ కార్యాలయం వరకు జరుగును.
ఫ్యాను గుర్తుకే మన ఓటు
ఎన్నికల తేది : 13-05-2024
బొల్లా గిరిబాబు
వై.యస్.ఆర్.సి.పి. యువ నాయకులు
వినుకొండ నియోజకవర్గం
శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
వినుకొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి
ఎన్నికల యుద్ధానికి సర్వం సిద్ధం..
ప్రజల ఆశీస్సులు, మీరు చేసిన అభివృద్ధే మీ ఆయుధం...
వినుకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ